కుభీర్ : బెల్గాం తండాలో గిరిజనులతో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

ఎదులాపురం : వాహనదారుడికి కరపత్రం అందజేసి కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

దస్తురాబాద్ : రాజనర్సయ్యను పరామర్శిస్తున్న జాన్సన్ నాయక్, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

బోథ్ : కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీ తుల శ్రీనివాస్

గ్యారెంటీలతో మోసం చేసిన్రు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి
- ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలి
- మాజీ మంత్రి జోగు రామన్న
- బీఆర్ఎస్ నాయకుల ప్రచారాలు.. సమావేశాలు..

ఎదులాపురం, ఏప్రిల్ 30 : ఆరు గ్యారెంటీలు అని చెప్పి గద్దెనెక్కి మోసం చేసిన కాంగ్రెస్‌ను, పదేండ్లలో తెలంగాణకు ఏమి చేయని బీజేపీని ఓడించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని నేతాజీచౌక్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పారన్నారు. కేసీఆర్ పాలనలో 24 గంటల కరెంట్ ఇస్తే నేడు 18 గంటలు వస్తున్నదన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ మోసపోయే పరిస్థితి వస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ ప్రజల ఆశయాలను, అన్యాయాలను పార్లమెంట్ నిలదీసేందుకు కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీగా ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ప్రచారంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, సీనియర్ నాయకుడు యూనిస్ అక్బానీ, వార్డు కౌన్సిలర్లు దమ్మపాల్, రామ్‌కుమార్, మిష్ణు, కోవరావి, స్వాగత్, పట్టణ మహిళావిభాగం అధ్యక్షురాలు స్వరూపరాణి, కార్యదర్శి మమత, సభ్యులు పాల్గొన్నారు.

నేరడిగొండ : సక్రియానాయక్ తండాలో ఓటు అభ్యర్థిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి : బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. నేరడిగొండ మండలంలోని సక్రియనాయక్‌తండా, బుర్కపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మడం లేదన్నారు. మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని వెల్లడించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటిన ఇచ్చిన హామీలను నెరవేర్చిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే కరెంట్ కష్టాలు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముందుగా రాజురా గ్రామంలో జగదాంబాదేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్‌సింగ్, సీనియర్ నాయకులు సయ్యద్ జహీర్, నాయకులు గులాబ్‌సింగ్, మదన్‌సింగ్, నారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, జాదవ్ రమేశ్, ప్రతాప్‌సింగ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున కుభీర్‌తో పాటు పలు గిరిజన గ్రామాల్లో పార్టీ ముథోల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కిరణ్ కొమ్రెవార్, పార్టీ మండల నాయకులతో కలిసి ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ ప్రచారం నిర్వహించారు. ఈజీఎస్ కూలీలు, మహిళలు, యువకులతో సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకుల మాయ మాటలకు మరోమారు మోసపోవద్దన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నమ్మించి మోసం చేసిందని ప్రజలు తిట్టిపోసుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కు గ్రామ గ్రామాన బ్రహ్మరథం పడుతున్నారని, ఇది చూసి సీఎం రేవంత్‌రెడ్డి ఒట్లు పెట్టుకుంటున్నారని విమర్శించారు. అనంతరం ఆయనను పలు గ్రామాల్లో సత్కరించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, పీఏసీఎస్ చైర్మన్ రేకుల గంగాచరణ్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, గంధం పోశెట్టి, జీ బాబు, శంకర్, అనిల్ రాథోడ్, గిరిజనులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే మండల కేంద్రంతో పాటు, బెల్గాం, బెల్గాం తండా, తండా-2, దార్కుభీర్, నిఖ్వ తదితర గ్రామాల్లో హైదరాబాద్‌కు చెందిన చెందిన ప్రముఖ వైద్యురాలు చైతన్య కొమ్రెవార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలకు చెందిన 25 మంది యువకులు, మహిళలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి, కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆత్రం సక్కుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, బాబు, సర్పంచులు బాలేరావు శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

దస్తురాబాద్, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ దస్తురాబాద్ మండల ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య ఇటీవల ప్రమాదానికి గురవగా, మండల కేంద్రంలోని తన ఇంటి వద్ద ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పరామర్శించారు. వారి వెంట మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, నాయకులు ఒడిసే మాణిక్ రావు, దుర్గం రాజలింగు, దుర్గం శంకర్, బొమ్మెన గోపి, దాసరి సుధాకర్, మర్రిపెల్లి విజయ్ తదితరులున్నారు.

భైంసాలో సమావేశం..

భైంసా, ఏప్రిల్ 30 : భైంసా పట్టణంలోని ఎన్ఆర్ గార్డెన్‌లో బూత్ కమిటీల ముఖ్య కార్యకర్తలతో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు కృషిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈయన వెంట పార్లమెంట్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యాంసుందర్, విలాస్‌గాదేవార్, చరణ్, దత్తు, నంగి రాజేశ్, పోశెట్టి, వాసే, నసీర్ బేగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నార్నూర్‌లో..

నార్నూర్, ఏప్రిల్ 30 : మండలంలోని మలంగి, నాగల్‌కొండ, ఖైరదట్వా, నడంగూడ, గుండాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ప్రచారం నిర్వహించారు. నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ సురేశ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటాలతో మోసపోవద్దని అన్నారు. ప్రజల పక్షాన పార్లమెంట్‌లో పోరాడాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. ఇక్కడ సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, మాజీ సర్పంచ్ కనక ప్రభాకర్, మడావి సాగర్, శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌ఖాసీం, మానిక్‌రావ్, ,రాథోడ్ సుభాష్, విష్ణు, నాగోరావ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బోథ్‌లో..

బోథ్, ఏప్రిల్ 30 : మండలంలోని నిగిని, కంటేగాం, బాబెరాతండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బాబుసింగ్, రామారావ్, అల్లకొండ ప్రశాంత్, రూప్‌చంద్, రవి పాల్గొన్నారు.

తలమద్రిగ్రామంలో..

ఇచ్చోడ, ఏప్రిల్ 30 : తలమద్రి గ్రామంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, ప్రవీణ్ రాథోడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హస్నాపూర్‌లో..

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 30 : హస్నాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ అజయ్, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

తాంసిలో..

తాంసి, ఏప్రిల్ 30 : మండలంలోని జామిడి, పాలోడి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, వినోద్ రెడ్డి, వెంకటరమణ, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, కేశవ్ రెడ్డి, భరత్, అశోక్, వెంకట్‌రెడ్డి, కాంతా రెడ్డి పాల్గొన్నారు.

అర్లి(టీ), అంతర్గాంలో..

తాంసి(భీంపూర్), ఏప్రిల్ 30 : భీంపూర్ మండలంలోని అర్లి(టీ), అంతర్గాం గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నాగయ్య, నాయకులు నరేందర్ యాదవ్, లస్మన్న, నితిన్, సంతోష్, అనిల్ పాల్గొన్నారు.

కుచులాపూర్‌లో..

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 30 : ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కేదారేశ్వర్ రెడ్డి అన్నారు. కుచులాపూర్ గ్రామంలో ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

రాంపూర్, గంగాపూర్, బిగ్నూర్‌లో..

బజార్‌హత్నూర్, ఏప్రిల్ 30: కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి ఆగంకావద్దు..మళ్లీ మోసపోవద్దని బీఆర్ఎస్ యువజన సంఘం మండలాధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ అన్నారు. రాంపూర్, గంగాపూర్, దిగ్నూర్ గ్రామాల్లో మాజీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి ఎన్నిక ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజారాం, రమణ, మధుకర్, చైతన్య, వినోద్, సాయన్న, జానార్దన్, లక్ష్మణ్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాంసి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్ : రాంపూర్‌లో..

ఉట్నూర్ రూరల్ : హస్నాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

కడెం మండలాధ్యక్షుడిగా జీవన్ రెడ్డి



అధ్యక్షుడు జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న జాన్సన్ నాయక్

కడెం, ఏప్రిల్ 30 : బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడిగా జీవన్ రెడ్డిని మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ నియమించారు. తనపై నమ్మకం ఉంచి, మండలాధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తాని, రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఆత్రం సక్కు గెలుపు కోసం పనిచేస్తాని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయనను జాన్సన్ నాయక్ సన్మానించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భైంసాలో కాంటాక్ట్ ప్రోగ్రాం

భైంసా, ఏప్రిల్ 30 : భైంసా పట్టణంలోని ఓవైసీ నగర్‌లో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా తనిఖీల్లో సరైన పత్రాలు లేని 113 బైకులు, 13 ఆటోలు, ఒక ఫోర్‌విల్లర్ స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 30 : మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీవో రమేశ్ పరిశీలించారు. మస్టర్లను తనిఖీ చేసి, కూలీలతో మాట్లాడారు. పనుల్లో జాగ్రత్తలు పాటించాలని కూలీలకు సూచించారు. అనంతరం నర్సరీలను పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, టీఏ గోవింద్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజన్న, కాంతం, కూలీలు తదితరులున్నారు.

ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

ఖానాపూర్, ఏప్రిల్ 30 : విధి నిర్వహణలో ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని ఖానాపూర్ ఫైర్ స్టేషన్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఖానాపూర్ అగ్నిమాపక కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఏ నర్సయ్య మంగళవారం ఉద్యోగ విరమణ పొందగా, ఆయనను శాలువాలతో సన్మానించారు. సిబ్బంది ముబిన్, సత్తన్న, కృష్ణ, వెంకటేశ్, శంకర్, చిన్నయ్య పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

పెంబి, ఏప్రిల్ 30 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని మండల ప్రత్యేకాధికారి మధుసూదన్ స్వామి అన్నారు. మందపల్లి, నాగాపూర్ గ్రామంలో మంగళవారం పర్యటించి, మిషన్ భగీరథ ట్యాంక్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో రత్నాకర్ రావు, మిషన్ భగీరథ ఏఈ విష్ణు పాల్గొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

దస్తురాబాద్, ఏప్రిల్ 30 : మండలంలోని దేవుని గూడెం గ్రామానికి చెందిన ముకిరాల బక్కన్న (55) ఆదివారం తునికాకు సేకరణ వెళ్లి అదృశ్యమవగా, మంగళవారం మృతదేహం లభించింది. గ్రామస్తుల తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన ముగ్గురితో బక్కన తునికాకు సేకరణకు కడెం మండలం గంగాపూర్ అటవీ ప్రాంతానికి వెళ్లాడు. అక్కడే భోజనం చేస్తున్న సమయంలో బక్కన మళ్లీ వస్తానని పక్కకు వెళ్లాడు. ఎంత చూసినా, పిలిచినా రాకపోయే సరికి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అధికారులు, గ్రామస్తులు ఎంతవెతికినా ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం గంగాపూర్-అల్లంపెల్లి అడవుల మధ్య చెట్టుకింద మృతదేహం కనిపించింది.

ప్రమాదంలో 18 మందికి గాయాలు

ఎదులాపురం, ఏప్రిల్ 30 : గుడిహత్నూర్ మండలం సీతాగొంది గ్రామ సమీపంలో మ్యాక్స్‌పికప్ వాహనం బోల్తాపడడంతో 18 మంది గాయాలయ్యాయి. జైనూర్ మండలం పొలస గ్రామంలో సోమవారం జరిగిన వివాహ వేడుకల్లో మహారాష్ట్రకు చెందిన బంధువులు వచ్చారు. తిరిగి మంగళవారం మ్యాక్స్‌పికప్ వాహనంలో జైనూర్ నుంచి మహారాష్ట్రలోని మహోర్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో గుడిహత్నూర్ మండలంలో సీతాగొంది వద్ద వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న 22 మందిలో నుంచి 18 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

బోథ్, ఏప్రిల్ 30 : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మంగళవారం చింతల్‌బోరి గ్రామంలో వారం రోజులుగా జరుగుతున్న అఖండ హరినామ సప్తాహ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

జైనథ్, ఏప్రిల్ 30 : పిప్పర్‌వాడలో ఏర్పాటు చేసిన టోల్‌ప్లాజా చెక్‌పోస్టు వద్ద మంగళవారం ఎఫ్ఎస్టీ టీం మేజిస్ట్రేట్ అధికారి జ్ఞానేందర్ షా ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. మహారాష్ట్రలోని వర్ధ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారులో రూ.1.22 లక్షలు పట్టుబడ్డాయి. యజమాని అంకిత్ సింగనియాపై కేసు నమోదు చేశారు. నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఎస్‌బీఐ ఖాతాలో జమ చేసినట్లు ఎఫ్ఎస్టీ టీం అధికారి తెలిపారు.

విధులు అప్రమత్తంగా నిర్వర్తించాలి

నిర్మల్ టౌన్.ఏప్రిల్ 30 : పార్లమెంట్ ఎన్నికల విధుల్లో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్స్) అప్రమత్తంగా తమ విధులు నిర్వర్తించాలని నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఆర్‌వో భుజంగరావ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఎదులాపురం, ఏప్రిల్ 30 : రిమ్స్ మెడికల్ కళాశాల వైద్యవిద్యార్థులు బాలసాయి, డేవిడ్‌రాజ్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా, రిమ్స్ వైద్య అధ్యాపకుల బృందం, విద్యార్థులు.. గతంలో పని చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ రూ.20వేలు, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ రూ.20వేలు, డాక్టర్ సుమలత రూ.20వేలతో పాటు మొత్తం రూ.8,08,796 జమ చేశారు. నగదును మంగళవారం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో బాధిత కుటుంబాలకు సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్, వైద్యులు ఇద్రీస్‌అక్బని, ఓంప్రకాశ్, హేమలత, సిబ్బంది అందజేశారు.

కేజీబీవీల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 30 : నిర్మల్ జిల్లాలోని కేజీబీవీ పాఠశాలలు సైతం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఇంచార్జి సెక్టోరియల్ అధికారిని సలోమి కరుణ తెలిపారు.నిర్మల్ జిల్లాలో 18 కేజీబీవీ పాఠశాలలు ఉండగా..ఇందులో 734 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరుకాగా...733 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణులయ్యారు.వీరిలో మొత్తం 12 మంది 10జీపీఏ సాధించారు. భైంసా, దస్తూరాబాద్, దిలావర్‌పూర్, కడెం, మామడ, ముధోల్ కేజీబీవీల్లో ఒక్కొక్కరు 10 జీపీఏ మార్కులు సాధించగా....సోన్ కేజీబీవీలో నలుగురు విద్యార్థులు శ్రీవర్షిణి, పి.హర్షిత, ఈ.శ్రీవాణి, జి. శృతి, తానూర్ కేజీబీవీలో ఇద్దరు విద్యార్థులు పి. శిరీష, డి.దివ్యలు,10 జీపీఏ మార్కులు సాధించారు.17 కేజీబీవీల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించగా...ఖానాపూర్ (మస్కాపూర్) కేజీబీవీ పాఠశాల మాత్రమే 96.97 ఉత్తీర్ణత శాతం సాధించింది.

నిర్మల్ పట్టణంలోని సోఫినగర్ గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నీరడి గంగాశంకర్ తెలిపారు. ఠశాలలో 79 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరు కాగా 79 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇందులో 11 మంది విద్యార్థులు 10 జీపీఏ మార్కులు సాధించారని 9.8-19 మంది, 9.7-18, 9.3-10, 9.3-3 ముగ్గురు విద్యార్థులు సాధించారని ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అభినందించారు.

ఆదిలాబాద్ జిల్లాలో..

నార్నూర్/ఇచ్చోడ/నేరడిగొండ/జైనథ్/, ఏప్రిల్ 30 : నార్నూర్ మండలంలోని తెలంగాణ ఆదర్శ, కేజీబీవీ, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల, జడ్పీఎస్ఎస్ ఉర్దూ మీడియం, గాదిగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర, అర్జుని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల, ఝరి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర, కేజీబీవీల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇచ్చోడ మండల టాపర్‌గా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కట్కం వైష్ణవి (10 జీపీఏ) నిలిచింది. కేజీబీవీ విద్యార్థినులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. నేరడిగొండ మండలంలో 96.6 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కుమారి జడ్పీహెచ్ఎస్, కుంటాల (కే) ఏహెచ్ఎస్, కొర్టికల్(కే) ఏహెచ్ఎస్, నేరడిగొండ టీడబ్ల్యూఈఐఎస్‌లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో అన్‌రెడ్డి భూమారెడ్డి తెలిపారు. మండల టాపర్‌గా తేజాపూర్ పాఠశాల విద్యార్థిని ప్రణీత రెడ్డి (9.7 జీపీఏ) నిలిచింది. జైనథ్ మండలంలో 96 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈవో జంగుల శ్రీనివాస్ తెలిపారు. కూర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బీ అమూల్య, జైనథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి పిడుగు హరిప్రియ యాదవ్ 10 జీపీఏ సాధించి టాపర్లుగా నిలిచారు. ఎంఈవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు మద్ది లస్మన్న, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఇక సెలవు..

- కనుమరుగవుతున్న పాఠశాల భవనం
- దస్తురాబాద్ బడి కూల్చివేత

పాఠశాలను చూసేందుకు వచ్చిన హెచ్ఎం, పూర్వ విద్యార్థులు

దస్తురాబాద్, ఏప్రిల్ 30 : 52 ఏండ్లుగా విద్యనందించిన పాఠశాల భవనం.. ఇక సెలవు అంటున్నది. దస్తురాబాద్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల కనుమరుగవుతున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఈ బడి 'మన ఊరు-మన బడి' కింద ఎంపికైంది. ప్రస్తుతం నూతన భవనం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. కాగా, సదరు కాంట్రాక్టర్ సోమవారం భవనాన్ని కూల్చే పనులు ప్రారంభించారు. చివరిసారి పాఠశాలను చూసేందుకు హెచ్ఎం గంగాధర్, ఉపాధ్యాయుడు రవీందర్, పీఈటీ నవీన్, సీఆర్పీ తిరుపతితో పాటు పూర్వ విద్యార్థులు వచ్చారు. ఫోన్లలో ఫొటోలను బంధించుకున్నారు.

నెరవేరని స్కీమ్‌లు

భైంసా, ఏప్రిల్ 30 : కాంగ్రెస్ పాలన అంటేనే నెరవేరని స్కీమ్‌లు అమలుకాని స్కామ్‌లా ఉంటుందని బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. భైంసా పట్టణంలోని గౌరీ శంకర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన బీజేపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన కాంగ్రెస్ వాగ్దానాలు ఇవ్వడం తప్ప అమలు పర్చడంలో ఎప్పుడూ విఫలమే అవుతుందని విమర్శించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

జైనథ్, ఏప్రిల్ 30 : రాష్ట్రంలో రైతు రుణమాఫీ, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. మంగళవారం మండలంలోని భోరజ్, సిర్సన్న, గూడ, రాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండలాధ్యక్షుడు కట్కం రాందాస్, బీజేపీ జిల్లా అధికారుల ప్రతినిధి చిల్కూరి జ్యోతిరెడ్డి, నాయకులు ఆదినాథ్, సుభాష్, చైతన్ పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

ఎదులాపురం, ఏప్రిల్ 30 : నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా కే ప్రభాకర్‌రావు మంగళవారం న్యాయమూర్తి ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎస్పీ గౌష్ ఆలం ఆయనకు పూలమొక్క అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జిల్లా పరిస్థితులపై ఇరువురు చర్చించారు.

బీజేపీని ఓడించాలి

ఎదులాపురం, ఏప్రిల్ 30 : ఇటీవల వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన లౌకిక విలువలు సాహిత్యం అనే సదస్సులో చొరండి ఫాసిస్ట్ మూకలు చేసిన దాడిని ఖండిస్తున్నామని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సి అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్